క్లుప్తంగా

బాధితులకు అండగా ఉంటాం



జక్రాన్‌పల్లి : మండలంలోని చింతలూరులో మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అశోక్ కుటుంబాన్ని ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చిన్నారెడ్డి, సాయారెడ్డి, వినోద్, లక్ష్మణ్, నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ ఉన్నారు.

ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన జాన గంగాధర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం పరామర్శించారు. నవీన్‌గౌడ్, సాయిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగాధర్, మల్లయ్య, మురళి ఉన్నారు.

ఉపాధి కూలి రూ.600 చెల్లించాలి

ఇందల్వాయి: ఉపాధి హామీ కూలి రూ.600 చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని అన్సాన్‌పల్లిలో ఉపాధి కూలీలతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ పథకం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. నాయకులు రమేష్, సాయారెడ్డి, కిశోర్, దామోదర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వెంట్రిలాక్విజం



నిజామాబాద్ అర్బన్: బాలభవన్‌లో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శనివారం జాదూ రంగనాథ్ వెంట్రిలాక్విజం ప్రదర్శన ఆకట్టుకుంది. ఆయన బొమ్మతో మాట్లాడించగా చిన్నారులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ విఠల్ ప్రభాకర్, వెంకటలక్ష్మి, ఉమాబాల, పుష్పలత, అర్చన, శ్రీలత, గణేశ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం


నిజామాబాద్ నాగారం: నగరంలోని బ్రహ్మపురిలో నివాసముంటున్న పద్మావర్ సంతోష్ కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతూ మరణించాడు. నిరుపేద కుటుంబం కావడంతో శనివారం శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు ఆయన భార్యకు రూ.5,755 అందజేశారు. చెన్నోజి బాలరాజు, అలవాల లక్ష్మణ్, గాదెవారి ప్రవీణ్ పాల్గొన్నారు.

యువకుల రక్తదానం



నిజామాబాద్‌నాగారం : నగరంలోని సాయినగర్‌కు చెందిన భవానీ యూత్ సభ్యులు శేఖర్, యువకులు శనివారం నగరంలోని రెడ్‌క్రాస్‌కు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. నగరంలో రక్తం కొరత ఉందని రెడ్‌క్రాస్ అర్బన్ చైర్మన్ నరాల సుధాకర్ ద్వారా తెలుసుకొని దాదాపు పదిమంది యువకులు రక్తదానం చేశారు. ఇందూరు బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు రామకృష్ణ, సాయికృష్ణ, రఘురాం, సంతోష్, వెంకటేశ్ రవీందర్, అనిల్, రాకేశ్ పాల్గొన్నారు

ఎమ్మెల్సీని కలిసిన కార్పొరేటర్



ఖలీల్‌వాడి : పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను శనివారం హైదరాబాద్‌లో 47 డివిజన్ కార్పొరేటర్ అరుణ్ తోపాటు కాంగ్రెస్ నేతలు కలిశారు. డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఆయనను సన్మానించారు.

ఇంటర్ అడ్మిషన్లు ఆన్‌లైన్‌లో చేపట్టాలి



నిజామాబాద్ అర్బన్ : ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దామ సునీల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇష్టారీతిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకులు బాలకృష్ణ, సాయికుమార్, దుర్గాదాస్, రితేష్, అలంకార్ తదితరులు పాల్గొన్నారు.

వద్దన్నా అక్కడే విధులు

- వైద్యారోగ్యశాఖలో డిప్యుటేషన్లు రద్దు
- మున్సిపల్ శానిటేషన్ విభాగంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్
- సొంత శాఖకు రావడానికి విముఖత
- నోటీసు పంపిన డీఎంహెచ్‌వో

నిజామాబాద్ నాగారం : వైద్యారోగ్య శాఖలో డిప్యుటేషన్లు రద్దు చేసినా ఆ అధికారి మాత్రం ఇంకా డిప్యుటేషన్‌పైనే కొనసాగుతున్నాడు. మున్సిపల్‌లో పనిచేస్తున్న ఆయనను సొంత శాఖకు రమ్మని డీఎంహెచ్‌వో చెప్పినా వినడం లేదు. వైద్యారోగ్య శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా డిప్యుటేషన్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే జిల్లా వైద్యారోగ్య శాఖలోని సూపర్‌వైజర్ కేడర్‌కు చెందిన నటరాజ్‌గౌడ్ మాత్రం మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డీఎంహెచ్‌వో తుకారాంరాథోడ్ డిప్యుటేషన్లు రద్దయ్యాయని, తిరిగి రావాలని చెప్పినా పట్టించుకోవడం లేదు. దీంతో డీఎంహెచ్‌వో ఆయన నెల జీతం ఆపారు. అంతేగాకుండా మున్సిపల్ కార్యాలయానికి నోటీసు పంపారు.



16 ఏళ్లుగా బల్దియాలోనే..

శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నటరాజ్‌గౌడ్ 16 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. మాతృసంస్థ డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి డిప్యుటేషన్‌పై వచ్చారు. రెండేళ్ల చొప్పున పొడిగించుకుంటూ ఇక్కడే తిష్ట వేశారు. గతంలో డిప్యుటేషన్ గడువు ముగిసినా అలాగే విధులు నిర్వహిస్తూ పైరవీలు చేసుకుంటూ కొనసాగుతూ వచ్చారు. ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా సమయంలో కూడా గడువు ముగిసినా, మళ్లీ ఏడాది పొడిగించుకున్నారు.

జీతం ఆపినా..

శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నటరాజ్‌గౌడ్ వైద్యారోగ్యశాఖలో హెల్త్‌సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించాలి. అయితే డిప్యుటేషన్‌పై మున్సిపాలిటీకి వచ్చాడు. ఏళ్ల తరబడిగా ఇక్కడే ఉండిపోయాడు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ హెల్త్ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూ డిప్యుటేషన్లు ఫిబ్రవరిలో రద్దు చేశారు. అందరూ తమ సొంత శాఖకు వెళ్లిపోయారు. ఈయన మాత్రం ఇక్కడే ఉన్నారు. వైద్యరోగ్య శాఖాధికారులు జీతం ఆపినా స్పందించలేదు. దీంతో మున్సిపల్ కార్యాలయానికి సైతం నోటీసు అందజేశారు.

సొంతశాఖకు వస్తేనే వేతనం

వైద్యారోగ్య శాఖలో డిప్యుటేషన్లు రద్దయ్యాయి. ఇతర శాఖల్లో ఉన్న సరే సొంతశాఖకు రావాల్సిందే. నటరాజ్‌గౌడ్‌కు సైతం ఇదే విషయం చెప్పాం. ఆయన స్పందించకపోవడంతో వేతనం ఆపేశాం. మున్సిపల్ కార్యాలయానికి నటరాజ్‌గౌడ్‌ను వెనక్కి పంపించాలని నోటీసు ఇచ్చాం.

– తుకారాం రాథోడ్, డీఎంహెచ్‌వో

ఆధ్యాత్మికం..

7 నుంచి శ్రీ సూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం



సుభాష్‌నగర్ : నగరంలోని శ్రీ లక్ష్మి గణపతి మహా ఆలయంలో శ్రీ సూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం జూన్ 7, 8, 9వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులుఅరుణ్ కుమార్ శర్మ తెలిపారు. శనివారం నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో ఆయన మాట్లాడారు. 7న యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, శ్రీ సూక్త పారాయణం, 8న శ్రీ సూక్త పారాయణం తర్పణములు, శ్రీ సూక్త యజ్ఞం, శ్రీ చక్రానికి కుంకుమార్చనలు ఉంటాయన్నారు. 9న శ్రీ సూక్త యజ్ఞం సిద్ధిబుద్ధి గణపతి కల్యాణం, పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తాయని వివరించారు. మూడు రోజులు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ప్రముఖులతో ప్రవచనాలు, సంగీతం, సాహిత్యం, కవి సమ్మేళనం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని, ఆదివారం ఉదయం యాగశాలకు భూమిపూజ ఉంటుందని తెలిపారు. ఆలయ ప్రతినిధి అంకం జగదీశ్వర్ పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి రజతోత్సవం



ధర్పల్లి : ధర్పల్లి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రజతోత్సవ శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సత్యసాయి పల్లకీ సేవా చేపట్టారు. అనంతరం ప్రవచనాలను బోధించారు. బాలవికాస్ చిన్నారులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సిద్దిపేట జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ యమునారాణి, జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్, చిలక శంకర్, గంగాధర్, బుచ్చన్న, శోభ, వినిత, జ్యోతి, నవనీత, లక్ష్మి, రాజమణి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ జాతీయ శిబిరంలో రాంపూర్ విద్యార్థులు



డిచ్‌పల్లి : మేడ్చల్ సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈ నెల 14 నుంచి 25వరకు జరిగిన 'ఏక్ భారత్ – శ్రేష్ఠ్ భారత్' ఎన్‌సీసీ కేడెట్ల జాతీయ స్థాయి శిబిరంలో డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామ ఉన్నత పాఠశాల కేడెట్లు (విద్యార్థులు) ఏ భావన, పి వైష్ణవి పాల్గొన్నారు. ఈ శిబిరంలో తెలంగాణ తో పాటు గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నట్లు ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ ఖత్రి తెలిపారు.

అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ప్రచారం



ధర్పల్లి : మండలంలోని దుబ్బాక, చల్లగరిగే గ్రామాల్లో ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం అధ్యాపకులు శనివారం ప్రచారం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి ప్రవేశాలు పొందాల్సిందిగా కోరారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న సౌకర్యాలను విద్య బోధన గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ, సీఈసీ కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో సీట్లు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ రాజీయోద్దీన్ తెలిపారు.

ఫేక్ డాక్యుమెంట్స్‌పై విచారణ జరపాలి



నిజామాబాద్ అర్బన్ : నగరంలోని శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలు నకిలీ డాక్యుమెంట్లతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాయని పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థలు విద్యాశాఖకి ఇచ్చిన ఫీజుల వివరాల కంటే అధికంగా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. నాయకులు వంశీ, సునీల్, ఉదయ్, శశాంక్, రాజు, గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌హెచ్ గెలవాలని పూజలు

ఇందల్వాయి : ఐపీఎల్‌లో ఫైనల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విజేతగా నిలవాలని ఇందల్వాయి గ్రామానికి చెందిన పలువురు యువకులు రామాలయంలో శనివారం పూజలు చేశారు. అభిమానులు లోకాని గోపి, అశోక్, విశాల్, సందీప్, బబ్లూ, అరుణ్, అర్వింద్, అనిల్, శ్రీకాంత్ ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు





సమావేశంలో పాల్గొన్న విత్తన డీలర్లు, ఏఈవోలు, మాట్లాడుతున్న రూరల్ ఏడీఏ ప్రదీప్

డిచ్‌పల్లి : విత్తన దుకాణాల డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ రూరల్ ఏడీఏ ప్రదీప్ హెచ్చరించారు. శనివారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి రైతు వేదికలో డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి మండలాలకు చెందిన విత్తన దుకాణాల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ.. డీలర్లు రైతులకు విధిగా రశీదు ఇవ్వాలని, విత్తన లైసెన్స్ వివరాలు, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రోజువారిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు రాంబాబు, దేవిక, ఏఈవోలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు చేయాలి

నిజామాబాద్ రూరల్ : విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈవోలు తమ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఏవో జాదవ్ హీరా ఆదేశించారు. నిజామాబాద్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మోపాల్, రూరల్ డీలర్లు, సొసైటీ సీఈవోలతో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు.

విత్తన విక్రయ వివరాలు నమోదు చేయాలి





డిచ్‌పల్లిలో తనిఖీ చేస్తున్న ఏడీఏ ప్రదీప్, ఏవో రాంబాబు.. జక్రాన్‌పల్లిలో ఏవో దేవిక..

డిచ్‌పల్లి : విత్తనాలు విక్రయించే డీలర్లు, ప్రాథమిక సహకార సంఘాల సీఈవోలు రైతులు కొనుగోలు చేసిన విత్తనాల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని నిజామాబాద్ రూరల్ ఏడీఏ ప్రదీప్ సూచించారు. శనివారం డిచ్‌పల్లి మండల వ్యవసాయాధికారి రాంబాబుతో కలిసి ఏడీఏ మండల కేంద్రంలోని పలు విత్తన విక్రయ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి విత్తన విక్రయ డీలర్లు రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి దేవిక శనివారం తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు ఎమ్మార్పీకే విక్రయించాలని, రైతులకు రసీదు ఇవ్వాలని సూచించారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

సిరికొండ : ఈదులు గాలలతో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిరికొండ ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్‌కు రైతు కూలీ సంఘం నాయకులు వినతి పత్రం అందచేశారు. మండల కేంద్రంలో ఏఈని ఆయన కార్యాలయంలో కలిసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వారు వివరించారు. నాయకులు రమేశ్, దామోదర్, లింబాద్రి, కిశోర్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.



ఏఈకి వినతి పత్రం అందజేస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం



బాల్కొండ: ముప్కాల్‌లో ముప్కాల్ అకాడమీ, స్థానిక చైతన్య క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్–16, 20 బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. కార్యక్రమానికి స్థానిక వైద్యుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, కబడ్డీ అసోషియేషన్ రాష్ట్ర టెక్నికల్ బోర్డు చైర్మన్ చంద్రమోహన్‌గౌడ్ హాజరూ మాట్లాడారు. గ్రామాల్లో శిక్షణ శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మించినందుకు అభినందనలు తెలిపారు.

ఎంపీడీవోకు ఫిర్యాదు

బాల్కొండ: ఆలయ నిర్మాణ పనులను అడ్డుకుంటున్న బాల్కొండ జీపీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని నిమిషాంబ దేవీ ఆలయ కమిటీ సభ్యులు ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. ఆలయం వద్ద నిర్మిస్తున్న కల్యాణ మండప పనులను అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రుజువులతో కార్యాలయానికి వెళ్తే అందుబాటులో లేరని, ఫోన్‌లో సంప్రదిస్తే సరైన సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేశారని పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,000	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	67,340	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	75	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	40
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	15	30	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 10.45, 1.45,7.40,10.40
	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్-(ఇంగ్లీష్)-4.45
స్క్రీన్-3	రాజు యాదవ్(తెలుగు)- 1.45, 4.40, 10.30, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 1.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (ఇంగ్లిష్) - 4.30, 7.45, 11.00
స్క్రీన్-2	శ్రీకాంత్ (హిందీ) - 1.15, రాజు యాదవ్ (తెలుగు) - 4.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు) - 6.55
స్క్రీన్-3	డర్టీ ఫ్లవర్ (తెలుగు) - 1.25, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 4.05, శ్రీకాంత్ (హిందీ) - 7.00, సీడీ (క్రిమినల్ ఆర్ డెవిల్ (తెలుగు) - 10.00
స్క్రీన్ -4	బిగ్ బ్రదర్ (తెలుగు) - 11.25, సిల్క్ సారీ (తెలుగు) - 2.00, రాజు యాదవ్ (తెలుగు) - 7.50, 10.30
దేవి	రాజు యాదవ్
నటరాజ్	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ(తెలుగు)

రైతులకు సరైన సలహాలు ఇవ్వాలి

డిచ్‌పల్లి : శిక్షణలో నేర్చుకున్న అంశాలను చక్కగా అర్థం చేసుకుని పంటల సాగులో రైతులకు సరైన సలహాలు ఇవ్వాలని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిజామాబాద్ పథక సంచాలకులు (పీడీ) ఆర్ తిరుమల ప్రసాద్ సూచించారు. ఆత్మ ఆధ్వర్యంలో శనివారం డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ రైతు వేదిక లో 'డిప్లమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ (డీఏఈఎస్‌ఐ)' 2023–24 బ్యాచ్ –2 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీడీ మాట్లాడుతూ.. ఈ కోర్సుతో డీలర్లకు వ్యవసాయంలో మెళకువలు, పంటల సాగులో నూతన పద్ధతులు తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం శిక్షణ సంబంధిత పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న పీడీ తిరుమలప్రసాద్

విద్యను వ్యాపారంగా మార్చడం తగదు

నిజామాబాద్ అర్బన్ : కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చడం తగదని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని నాందేవ్‌వాడలో గల మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో 'ఫీజుల నియంత్రణ– ఆవశ్యకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు మహేశ్ అధ్యక్షత వహించగా రిటైర్డ్ హెడ్మాస్టర్ నర్రా రామారావు మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు రూ.లక్షల కొద్దీ ఫీజులు వసూలు చేయడం బాధాకరమన్నారు. ప్రతి పాఠశాలలో పేద వర్గాల విద్యార్థులకు 25 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ ప్రైవేట్ బడుల్లో ఫీజుల వివరాలు ప్రదర్శించాలని డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేటింగ్ అథారిటీ చెప్పినా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్నారు. కార్క గణేశ్, అంజలి, రఘురాం, జన్నారపు రాజేశ్వర్, రామ్మోహన్‌రావు, రమేశ్‌బాబు, సుజాత, నరేశ్, దీపిక పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం : నగరంలోని సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులతో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఆపరేషన్ టౌన్–2 తోట రాజశేఖర్ తెలిపారు. సుభాష్‌నగర్, కంఠేశ్వర్, పాములబస్తి, హమల్‌వాడి, నాందేవ్‌వాడ, హౌసింగ్ బోర్డ్, బ్యాంక్ కాలనీలో కరెంట్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌నాగారం : ప్రైవేట్ కాలేజీల్లో ఉచిత ప్రవేశం కోసం దివ్యాంగ విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రసూల్‌బీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో 7.0, ఆపై జీపీఏ వచ్చిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, 08462 –251690 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

బాల్కొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బాల్కొండ చాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న క్రీడా మైదాన పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రోత్సాహానికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేశారు. నాయకులు యూనిస్, అన్వర్, కుందారుపు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ టోర్నమెంట్

నవీపేట: మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్‌ను శనివారం నిర్వహించారు. టోర్నమెంట్‌లో బాలికలు, బాలుర విభాగంలో ఆరు జట్లు పోటీపడ్డాయి. బాలికల విభాగంలో సుద్దులంకు చెందిన శ్రీకర్స్ జట్టు విజేతగా నిలువగా నిజామాబాద్‌కు చెందిన వారియర్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది. బాలుర విభాగంలో నిజామాబాద్‌కు చెందిన వారియర్స్ జట్టు విజేతగా నిలువగా.. తాడ్‌బిలోలికి చెందిన థండర్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది. అనంతరం విజేత జట్లకు ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి నర్సయ్య, నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు బహుమతులను అందజేశారు.

పాలమూరుకు తరలిన యువతులు



సుభాష్‌నగర్ విశ్వ హిందూ పరిషత్ యువతి విభాగం దుర్గా వాహిని ఆధ్వర్యంలో పాలమూరులో నిర్వహిస్తున్న ప్రశిక్షణ వర్గకు దుర్గావాహిని జిల్లా సంయోజక నాంచారి ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో శనివారం 26 మంది బయలుదేరి వెళ్లారు. ఈ శిక్షణలో యువతులకు కర్ర సాము, కరాటే, శౌర్య ప్రశిక్షణను ఇస్తారని ఝాన్సీరాణి తెలిపారు. వారికి విశ్వహిందూ పరిషత్ కార్యాలయం వద్ద సంస్థ ప్రతినిధులు కత్రాజి నరేందర్, రెబ్బ ఆనంద్, రమేశ్, మురళి వీడ్కోలు పలికారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899